# చిన్నారుల్లో మతసామరస్య భావాలు పెంపొందించాలి

వార్త, 2/12/07

ప్రభాతవార్త, సిటీబ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 1

ఉగ్రవాద, విచ్ఛిన్నకర కార్యకలాపాలను అంతమొందించే దిశగా సమాజాన్ని చైతన్యవంతం చేయాలని అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎబికె ప్రసాద్ ఉద్బోధించారు. చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికి తీసి, వారిలో మతసామరస్యం పట్ల అవగాహనపెంపొందించేందుకు 'చక్‌దే హైదరాబాద్' సంస్థ శనివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడే శక్తుల పట్ల చిన్నారులను చైతన్యవంతం చేసేందుకు చక్‌దే హైదరాబాద్ పూనుకోవడం అభినందనీయమన్నారు. రేపటి తరానికి ప్రాతినిధ్యం వహించే చిన్నారుల్లో మతసామరస్య భావాలను పెంపొందించాలని అన్నారు. గోకుల్, లుంబినిపార్కుల్లో చోటు చేసుకున్న బాంబు పేలుళ్ల అనంతరం హైదరాబాద్‌లో కనిపించిన మతసామర్యం, మొత్తంగా చిన్నారులపై ఈ సంఘటనల ప్రభావాన్ని అంచనా వేసేందుకు చక్‌దే హైదరాబాద్ సంస్థ ఏర్పడింది. పాఠశాలల్లో చదువుకొంటున్న పిల్లల మనోభావాలను తెలుసుకునేందుకు ఈ సంస్థ ప్రయత్నించింది. ఈ మేరకు పలు జిల్లాల్లోని పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులకు బాంబుపేలుళ్ళ, వాటి ప్రభావం, మతసామరస్యం, ఉగ్రవాదం, తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, కవితలు, కథలు వంటి సాంస్కృతిక అంశాల్లో పాల్గొన్న విద్యార్థులకు చక్‌దే హైదరాబాద్ సంస్థ ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేసింది. ఈ పోటీల్లో పాల్గొన్న పాఠశాలలకు ఎబికె ప్రసాద్ జ్ఞాపికలు బహూకరించారు. సంస్థకు ప్రధాన ప్రోత్సాహకులైన శ్రీశైల్‌రెడ్డి మాట్లాడుతూ, తాను ఇంగ్లండ్‌లో ఉన్న సమయంలో బాంబు పేలుళ్లు తీవ్రంగా కలచివేశాయని, ఈ సంఘటనలపై సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు, ఆందోళనను వ్యక్తం చేసే అవకాశం ఉందన్నారు. అయితే చిన్న పిల్లలు కూడా ఈ సంఘటనల పట్ల ఏ విధంగా ప్రభావితం అయ్యారనే దానిపై తాము దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రపంచాన్ని వీక్షించడానికి పిల్లలే కిటికీలు అని ఆయన అభివర్ణించారు. అలాంటి పిల్లల్లోని సృజనాత్మకతను, వారి మనోభావాలను మరింత అభివృద్ధి పర్చాల్సిన అవసరమున్నదని మొదట భావించామని చెబుతూ, కానీ వాళ్ల దగ్గర నుంచి పెద్ద వాళ్లు నేర్చుకోవలసిన అంశాలే చాలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ ఆవుల మంజులత పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. రచయిత్రి చంద్రలత, కవి సిఎస్‌వి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

**అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎబికె ప్రసాద్**



శనివారం పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తున్న ఎబికె ప్రసాద్; చిత్రంలో ఆవుల మంజులత తదితరులు

# టెర్రరిస్టులూ...తల్లి మనసు తెలుసా..?

‘టెర్రరిస్ట్ అంకుల్స్.. మీరు చేస్తున్న రక్తపాతం ఎవరిని బాధపెడుతుందోతెలుసా? దేశాలను, ప్రభుత్వాలను కాదు. అమ్మ మనసును. అవును.. హింస జరిగిన ప్రతి సారీ తల్లి మనసు ఎంత తల్లడిల్లిపోతుందో. అమ్మ అందరికీ అమ్మేకదా.. ఆమెను బాధపెట్టొద్దు’.‘మన చరిత్రను మార్చాలి. హిందూ ముస్లింలు అంటే శత్రువులు కాదు మంచి మిత్రులన్న సంగతిని అందరికీ తెలిసేలా చేయాలి’.‘అసలు బాంబులను మనుషుల మీదే ఎందుకు వేస్తున్నారు? ఏ దోమలమీదో, ఈగల మీదో వేయొచ్చుకదా! చక్కగా అందరం ఆరోగ్యంగా జీవించొచ్చు’. ... గోకుల్ ఛాట్, లుంబినీ పార్క్ బాంబుపేలుళ్లపై బాలల అంతరంగాలు ఇవి....

(ఆన్‌లైన్-సిటీబ్యూరో)

నగరంలో బాంబుపేలుళ్లు జరిగినప్పుడు అన్ని వర్గాల వారూ తమతమ అభిప్రాయాలను చెప్పారు. కానీ భావిపౌరులైన బాలలను మాత్రం అందరూ మర్చిపోయారు. ఈ మారణహోమంపై వారేమనుకుంటున్నారు.. ఎలా స్పందిస్తున్నారో తెలుసుకునేందుకు చక్‌దే హైదరాబాద్ సంస్థ సహకారంతో శ్రీశైల్‌రెడ్డి పంజుగుల ప్రయత్నించారు. నాలుగు జిల్లాల్లోని 35 పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన ద్వారా తమ అభిప్రాయాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. దీనికి అందరూ స్పందించి తమతమ వ్యాసాలను పంపించారు. వీరందరినీ అభినందించేందుకు, వారి వ్యాసాలపై సమీక్షించేందుకు శనివారం తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్‌టిఆర్ ఆడిటోరి

## ‘చక్‌దే’లో బాలల మనోగతం

యంలో సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అధికారభాషా సంఘం అధ్యక్షులు ఎబికె ప్రసాద్ మాట్లాడుతూ యుద్ధాలు ఆయుధాల వల్ల సంభవిచటం లేదని, మనిషుల వక్రబుద్ధి కారణంగానే జరుగుతున్నాయన్నారు. కాబట్టి చిన్నప్పటి నుంచే శాంతి గురించి చెబుతూ మంచి ఆలోచనలను పెంపొందించాలన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆవుల మంజులత మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థుల ఆలోచనలు చాలా సృజనాత్మకంగా వాటిని నలుగురితో పంచుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి చంద్రలత, శ్రీశైల్‌రెడ్డి పంజుగుల, సిఎస్ఎ షరీఫ్, ఎకె ప్రభాకర్, కె.రాజ్యలక్ష్మి, సౌదా అరుణ పాల్గొన్నారు. ముఖ్యఅతిథి బాలలకు మెమెంటోలు అందచేశారు. షాలిబండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.




కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అధ్యాపకురాలు విద్యార్థులు
భారతీయ విద్యాభవన్ జ్ఞాపిక అందుకున్న విద్యార్థి

ధన కనక గృహ వస్తు వాహన బహుమానాలతో





ఎ.బి.కె.ప్రసాద్ నుంచి అవార్డును అందుకుంటున్న రమాదేవి పబ్లిక్‌స్కూలు ఉపాధ్యాయురాలు



అవార్డు అందుకున్న హైదరాబాద్ పబ్లిక్‌స్కూలు విద్యార్థులు

ఈనాడు 2/12/07

## దేశభక్తి నింపిన

# 'చక్‌దే హైదరాబాద్'

న్యూస్‌టుడే, తెలుగు విశ్వవిద్యాలయం

సమాజంలోని హింసాప్రవృత్తిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే దానికి బాలబాలికలే సరియైన వారధి. 'పెద్ద'ల మనసుల్ని చిన్నారుల్లో దాగున్న మానవీయతే మేల్కొలపగలుగుతుందనే నినాదంతో న్యూసిలబస్ లిటిరేచర్ సంస్థ 'చక్‌దే హైదరాబాద్' పేరిట ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమం దేశభక్తి నినాదాలు, సమైఖ్యతా రాగాలతో వెల్లివిరిసింది. గోకుల్ చాట్, లుంబినీ పార్క్‌లో బాంబు దుర్ఘటనల అనంతరం భాగ్యనగరంలో ఏర్పడిన పరిస్థితులు, ప్రజల మనోభావాలు, ముస్లిం, హిందువుల మధ్య చెరగని స్నేహపరిమళం, విపత్కర పరిస్థితుల్లో సంయమన పాటింపుతదితర విషయాలను చక్‌దే హైదరాబాద్ గుర్తు చేసింది. ప్రవాసాంధ్రుడు శ్రీశైలరెడ్డి పంజుగుల, న్యూసిలబస్ లిటరేచర్ సంస్థ ప్రతినిధి సౌధాఅరుణ పరికల్పనలో రూపుదిద్దుకున్న 'చక్ దే హైదరాబాద్'లో పాఠశాల విద్యార్థులు గత 40 రోజులుగా ప్రత్యేక యాత్రను కొనసాగిస్తున్నారు. దీనికి ముక్తాయింపుగా శనివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కేంద్రంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి శాంతి యాత్రలో భాగస్వాములై వారి అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలియజేసిన పాఠశాల విద్యార్థులకు ప్రశంస పత్రాలను నిర్వాహుకులు అందజేశారు. ఈ సందర్భంగా బాలలు దేశభక్తి, సమాజశాంతి నేపథ్యంగా ప్రదర్శించిన సంగీత, నృత్యరూపాలు వైవిధ్యాన్ని చాటాయి. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డాక్టర్ ఏబీకె ప్రసాద్, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ ఆవుల మంజులత, రచయిత చంద్రలత అతిథులుగా పాల్గొన్నారు.